Passed second time by the A P
Legislative Assembly

Registered No. HSE/49. [Price : Rs.3.00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

**No. 1] AMARAVATI, MONDAY, 20th JANUARY, 2020.**

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 20th January, 2020.

## L. A. BILL No. 1 of 2020.

**A BILL TO PROVIDE FOR DECENTRALISATION OF GOVERNANCE AND INCLUSIVE DEVELOPMENT OF ALL THE REGIONS OF THE STATE OF ANDHRA PRADESH AND FOR PROVIDING FOR ESTABLISHMENT OF ZONAL PLANNING AND DEVELOPMENT BOARDS APART FROM PROVISIONS FOR THE SEATS OF GOVERNANCE IN DIFFERENT REGIONS OF THE STATE AND FOR MATTERS ANCILLARY THERETO.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventieth Year of the Republic of India as follows: —

### CHAPTER -I PRELIMINARY

Short title, application and commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Decentralisation and Inclusive Development of All Regions Act, 2020.

(2) It shall apply to the whole of the State of AndhraPradesh.

(3) It shall come into force at once.

Definitions

**2.** In this Act, unless the context otherwise requires,-

(a) Board means the Zonal Planning and Development Board constituted under the Rules as may be prescribed under this Act;

(b) Government means the Government of Andhra Pradesh.

**CHAPTER -II**

**ZONES AND VILLAGE / WARD SECRETARIATS**

Local Zones for Planning and Development.

**3.** The State Government, may by notification, demarcate the entire area of the State into such number of Zones as may be notified by defining the limits of such Zones.

Zonal Planning and Development Board.

**4.** (1) The Government shall by rules made in this behalf, shall provide for establishment of zonal planning and development boards for the zones created under Section 3 of the Act.

(2) The Government shall prescribe rules under the provisions of the Act providing for the composition of the Board and the procedure regulating its business consistent with the purposes of this Act.

Powers of the Zonal Planning and Development Boards.

**5.** (1) The Government shall entrust to the Boards such other powers as it may consider necessary to carry out the provisions of this Act.

(2) Without prejudice to the generality of the aforesaid, the power of the Board may include,-

(a) calling for reports and information from the officials of the State Government and its instrumentalities within that zone;

(b) ensuring the preparation, supervision and implementation of development plans of that Zone; and

(c) reviewing the implementation of the development plans of that Zone.

Functions of the Zonal Planning and Development Board.

**6.** (1) Government may entrust to the Boards such functions as it may consider necessary to give effect to the objectives of this Act. (2) Without prejudice to the generality of the aforesaid, the functions of the Board may extend to,-

(a) preparation of the Zonal Development plan and project plans;

(b) co-ordinate the supervision and implementation of Zonal Development plans, and project plans;

(c) to secure and oversee, the financing of Development plans in that zone; and

(d) to recommend in particular such measures as may be considered necessary to accelerate the pace of development of the backward areas within that zone.

(3) The government shall monitor the implementation of various welfare and development schemes through the village and ward Secretariats constituted for the purpose.

## CHAPTER - III

## SEATS OF GOVERNANCE

**7.** (1) To enable a decentralised model of governance and to provide an inclusive governance in the State there shall be three (3) Seats of Governance in the State of Andhra Pradesh, to be called as 'Capital(s)' as under : Seats of Governance.

(i) Amaravati Metropolitan Region Development Area (hereinafter referred to as Amaravati) to be called as the 'Legislative Capital'

(ii) Visakhapatnam Metropolitan Region Development Area (hereinafter referred to as Visakhapatnam) to be called as the 'Executive Capital'; and

(iii) Kurnool Urban Development Area (hereinafter referred to as Kurnool) to be called as the 'Judicial Capital'.

(2) The above regions shall be construed by the notifications issued under the provisions of the Andhra Pradesh Metropolitan Region and Urban Development Authorities Act, 2016. Act 5 of 2016.

**8.** The State Government shall endeavour to locate all the Institutions of the State, the State Department(s) and the instrumentalities of the State in the three Capital(s) under Section 7. Without prejudice to the generality of the foregoing the State shall, as far as practicable, seek to ensure the following: Establishments to be located.

(i) The seat of Legislature shall be at the Legislative Capital of Amravathi;

(ii) The RajBhawan, Secretariat and Offices of the Heads of the Departments of Government shall be located at the Executive Capital of Visakapatnam;

(iii) The Seat of all State Judicial Institutions established under State legislations, shall, as far as practicable, be located in the Judicial Capital of Kurnool;

(iv) The Government shall initiate steps to seek relocation of the Principal Seat of High Court of Andhra Pradesh to the Judicial Capital of Kurnool and for constitution of bench(es) of the High Court of Andhra Pradesh in accordance with the procedure prescribed under the Andhra Pradesh Reorganisation Act, 2014:

Provided that nothing in this Section shall prevent the Government from locating any Institution or Department(s) of Government in any Seat of Administration that may be at variance with the above or in any area other than the Seats of Authority in any special circumstances for reasons to be recorded in writing.

**CHAPTER - IV**

**MISCELLANEOUS**

Finance.

**9.** The State Government shall ensure that all financial requirements for achieving the objectives of this Act, be made available as and when the occations arises.

Act to override other laws.

**10.** The provisions of this Act shall have effect notwithstanding anything inconsistent therewith contained in any other law for the time being in force.

Power to remove difficulties.

**11.** (1) If any difficulty arises in giving effect to the provisions of this Act, the State Government may, by order published in the Official Gazette, make such provisions not inconsistent with the provisions of this Act as may appear to it to be necessary or expedient for removing the difficulty:

Provided that no such order shall be made after the expiry of two years from the date of commencement of this Act.

(2) Every order made under this Section shall be laid, as soon as may be after it is made, before each House of Legislature.

Power to make rules.

**12.** (1) The Government may by notification in the Andhra Pradesh Gazette, make rules to carry out all or any of the purposes of this Act,

(2) Every rule made under this Act shall immediately after it is made, be laid before the State Legislature if it is in session, and if it is not in session, in the session immediately following for a total period of fourteen days which may be comprised in one session or in two successive sessions, and if, before the expiration of the session in which it is so laid or the session immediately following, the Legislature agree in making any modifications in the rule or in the annulment of the rule, the rule shall, with effect from the date of notification of such modification of annulment in the Andhra Pradesh Gazette is notified have effect only in such modify form or shall stand annulled, as the case may be, so however, that any such modification or annulment shall be without prejudice to the validity of anything previously done under that rule.

## STATEMENT OF OBJECTS AND REASONS

The formation of the State of Andhra Pradesh in the year 1956 was one of the tumultuous events of the time. The State so constituted did not cater to the aspirations of all the people of the State was reflected in the Telangana Agitation of 1969, Jai Andhra Movement in 1971 and the events leading to another Telangana Agitation in the early part of the 21st century. The events culminating in the further division of the State of A.P. into Telangana and residuary State of Andhra Pradesh vide A.P. Re-organisation Act, 2014 indicated that the State failed to integrate the people of the State from all regions, culturally, emotionally and in sharing the fruits of development.

Soon after the bifurcation of the State, the manner in which the decision to locate the Capital of the State was arrived without regard to the recommendations of a Statutory Committee such as K.S. Sivaramakrishnan Committee appointed under Section 6 of the A.P Re-organisation Act, 2014 become controversial. The model of governance adopted was in replication of the same pattern which was followed in the unified State of Andhra Pradesh with all seats of governance and development patterns limited to a capital region, aimed at creation of a 'honeypot' as referred to in Sivaramakrishnan Committee report to the deprivation of economic development of other regions.

The Government of Andhra Pradesh, to ensure equitable and decentralised development to all the regions, have constituted an Expert committee vide G.O.Rt No. 585/MA&UD dt. 13.09.2019 with the terms of reference to take a review of the development plans initiated so far and suggest comprehensive development strategy for all-round development of the State including the capital. Simultaneously the Government awarded the project to M/s. Boston Consultancy Group (India) Private Limited for formulation of a comprehensive growth strategy, develop the roadmap and strategic programme management support for the State of Andhra Pradesh.

Upon the receipt of the report of the Expert committee and the report of the Boston Consultancy Group the Government have appointed a High Power Committee by G.O. Ms. No. 159/GAD (Cabinat-I) dt.29.12.2019 to examine their recommendations.

The High Power Committee Considering the reports of all the committees including Sivaramakrishnan Committee and after through deliberations and also listening to the farmers and other stake holders have finalised and submitted its report on 17.1.2020. The High Power Committee inter alia, opined as under:

(i) Historically the three regions of the residual State of A.P. had distinct and different socio-economic cultural and developmental dimensions.

(ii) Regional imbalances, absence of equitable growth have caused an acute sense of deprivation amongst various sections of the State population leading to disturbances in the State.

(iii) The logical solution would be to lay emphasis on distributed development and decentralized administration to ensure that the fruits of the socio economic progress are enjoyed equally by people of various regions.

(iv) The Committee laid stress on honouring historical commitments and balancing regional aspirations duly respecting the regional aspirations of all the regions of the State.

Keeping in view of the limited financial resources and economic means, the High Power Committee opines that deploying all the resources in one small region of 217 Sq. Kms is not advisable and would not address the wishes of backward areas. Further, it is inconsistent with the philosophy of decentralized and inclusive development.

The Council of Ministers, after a thorough examination of the report and recommendations of the HPC, have resolved to accept the recommendations and provide the legislative support and the statutory backing necessary for the said purpose.

Article 38 of the Constitution envisages that the State shall direct its policy, among other things, towards securing inclusive development of all regions of the State. To give effect to this constitutional provision, the State of Andhra Pradesh is bringing forth this legislation, for distribution of all state functions among all the regions and decentralisation of the various Institutions of the State, its departments, its instrumentalities etc. in its efforts for ensuring balanced and inclusive growth of the State of Andhra Pradesh.

Towards achieving decentralised and inclusive development of all regions, the Government have already taken decisions in this direction. In order to operationalise the agenda for decentralisation and inclusive development, village and ward Secretariats have been constituted for rural and urban local self governance respectively. Further, the government is also planning to reorganise the existing districts in the state, so as to have the same number of districts as are parliamentary constituencies.

Accordingly, Government have decided to undertake a specific new legislation for Decentralisation and Inclusive Development of All Regions in the State.

The Bill seeks to give effect to the above decisions.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance, Planning and Legislative Affairs

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clauses 2, 3, 4, 5, 6, 8 and 10 of the Bill authorizes the Government to issue notifications in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

As such the notifications issued, which is intended to cover matters mostly of procedural in nature is to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance, Planning and Legislative Affairs

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY.**

The Andhra Pradesh Decentralisation and Inclusive Development of All Regions Bill 2020, after it is passed by the Legislature of the State may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**BUGGANA RAJENDRANATH**
Minister for Finance, Planning and Legislative Affairs

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature (I/c.)

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో

## 2020, జనవరి 20వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2020లోని 1వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతములలో పాలనాపరమైన రాజధానుల కొరకైన నిబంధనలతో పాటుగా ప్రాంతీయ ప్రణాళిక మరియు అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేయుటకై నిబంధించుటకు మరియు రాష్ట్రంలోని అన్ని ప్రాంతములతో కూడిన అభివృద్ధి మరియు పరిపాలనా వికేంద్రీకరణను నిబంధించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైయవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

### అధ్యాయము - I

### ప్రారంభిక

సంగ్రహనామము, వర్తింపు మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములతో కూడిన అభివృద్ధి మరియు వికేంద్రీకరణ చట్టము, 2020 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికిని వర్తించవలెను.

(3) ఇది వెంటనే అమలులోనికి రావలెను.

నిర్వచనములు.

2. ఈ చట్టములో సందర్భము ఇతర విధముగా కోరిననే తప్ప,-

(ఎ) "బోర్డు" అనగా ఈ చట్టము క్రింద విహితపరచబడునట్టి నియమముల క్రింద ఏర్పాటు చేయబడిన జోనల్ ప్రణాళిక మరియు అభివృద్ధి బోర్డు అని అర్థము.

(బి) "ప్రభుత్వము" అనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అని అర్థము.

### అధ్యాయము- II

### జోనులు మరియు గ్రామ/వార్డు సచివాలయములు

ప్రణాళిక మరియు అభివృద్ధి కొరకైన స్థానిక జోనులు.

3. రాష్ట్ర ప్రభుత్వము, అధిసూచన ద్వారా రాష్ట్రంలోని మొత్తము ప్రాంతమును, అధిసూచించునట్టి సంఖ్యలో జోనులుగా ఎల్లలు ఏర్పరచవలెను మరియు అట్టి జోనుల సరిహద్దులను నిర్వచించవలెను.

జోనుల ప్రణాళిక మరియు అభివృద్ధి బోర్డు.

4. (1) ప్రభుత్వము, ఈ విషయంలో చేయబడిన నియమముల ద్వారా, ఈ చట్టము యొక్క 3వ పరిచ్ఛేదము క్రింద జోనుల కొరకు జోనల్ ప్రణాళిక మరియు అభివృద్ధి బోర్డులను ఏర్పాటు చేయుటకు వీలు కల్పించవలెను.

(2) ప్రభుత్వము, బోర్డు సంరచన కొరకు మరియు ఈ చట్టము యొక్క ప్రయోజనములకు సంగతముగా తన కార్యకలాపములను క్రమబద్ధము చేయు ప్రక్రియ కొరకు ఈ చట్టము క్రింద నియమములను రూపొందించవలెను.

జోనుల ప్రణాళిక మరియు అభివృద్ధి బోర్డుల అధికారములు.

5. (1) ప్రభుత్వము, ఈ చట్టము యొక్క నిబంధనలను నెరవేర్చుటకు తాను అవసరమని భావించునట్టి ఇతర అధికారములను బోర్డులకు అప్పగించవలెను.

(2) పైన పేర్కొనిన వాటి సాధారణతకు భంగము కలుగకుండా, బోర్డు యొక్క అధికారములలో ఈ క్రిందివి చేరి ఉండును,-

(ఎ) రాష్ట్ర ప్రభుత్వపు అధికారులు మరియు జోనులోని వాటి సాధకముల నుండి నివేదికలు మరియు సమాచారమును కోరుట;

(బి) ఆ జోనులో అభివృద్ధి ప్రణాళికలు తయారుచేసి, పర్యవేక్షణ మరియు అమలగునట్లు చూచుట; మరియు

(సి) ఆ జోనులో అభివృద్ధి ప్రణాళికల అమలును సమీక్షించుట.

జోనుల ప్రణాళిక మరియు అభివృద్ధి బోర్డుల కృత్యములు.

6. (1) ప్రభుత్వము, ఈ చట్టము యొక్క లక్ష్యములకు ప్రభావము కలిగించుటకు అవసరమని భావించునట్టి కృత్యములను బోర్డులకు మరియు గ్రామ/వార్డు సచివాలయములకు అప్పగించవచ్చును.

(2) పైన పేర్కొనిన వాటి సాధారణతకు భంగము కలుగకుండా బోర్డు కృత్యములు ఈ క్రింది వాటికి విస్తరించవలెను,-

(ఎ) జోనుల అభివృద్ధి ప్రణాళిక మరియు ప్రాజెక్టు ప్రణాళికల తయారీ;

(బి) జోనుల అభివృద్ధి ప్రణాళికలు మరియు ప్రాజెక్టు ప్రణాళికల పర్యవేక్షణ మరియు అమలుపరచుటకు సహకరించుట;

(సి) ఆ జోనులోని అభివృద్ధి ప్రణాళికల ఆర్థిక స్తోమతకు భద్రతను కల్పించుట మరియు పర్యవేక్షించుట; మరియు

(డి) ఆ జోనులోని వెనుకబడిన ప్రాంతముల అభివృద్ధి తీరును వేగవంతము చేయుటకు అవసరమని భావించునట్టి ప్రత్యేకమైన చర్యలను సిఫారసుచేయుట.

(3) ప్రభుత్వము, అందు నిమిత్తము ఏర్పాటు చేయబడిన గ్రామ మరియు వార్డు సచివాలయముల ద్వారా వివిధ సంక్షేమ మరియు అభివృద్ధి పథకముల పర్యవేక్షణ మరియు అమలును నిర్వహించవలెను.

## అధ్యాయము-III
## పరిపాలనా రాజధానులు

పరిపాలనా రాజధానులు.

7. (1) రాష్ట్రంలో పరిపాలనతో కూడిన మరియు వికేంద్రీకరించబడిన ఆదర్శవంత పాలనను అందించుటకు వీలుగా, ఈ క్రింది విధంగా 'రాజధాని (లు)' అని పిలువబడు మూడు (3) రాజధానులు ఉండవలెను:-

(i) 'శాసనపరమైన రాజధాని' గా పిలువబడు (ఇందు ఇక మీదట అమరావతిగా పేర్కొనబడు) అమరావతి మెట్రోపాలిటన్ అభివృద్ధి ప్రాంతము;

(ii) 'పరిపాలనా రాజధాని' గా పిలువబడు (ఇందు ఇక మీదట విశాఖపట్నంగా పేర్కొనబడు) విశాఖపట్నం మెట్రోపాలిటన్ అభివృద్ధి ప్రాంతము; మరియు

(iii) 'న్యాయపరమైన రాజధాని' గా పిలువబడు (ఇందు ఇక మీదట కర్నూలుగా పేర్కొనబడు) కర్నూలు పట్టణాభివృద్ధి ప్రాంతము.

(2) పై ప్రాంతములకైన నిర్దేశములను ఆంధ్రప్రదేశ్ మెట్రోపాలిటన్ ప్రాంత మరియు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థల చట్టము, 2016 క్రింద జారీ చేయబడిన అధిసూచనలుగా అన్వయించుకొనవలెను. 2016లోని 5వ చట్టము.

8. రాష్ట్ర ప్రభుత్వము, 7వ పరిచ్ఛేదము క్రింద మూడు (3) రాజధానులలో రాష్ట్ర సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ శాఖ(లు) మరియు రాష్ట్ర సహాయ సాధకములు అన్ని ఉండునట్లు చూడవలెను. పైన పేర్కొనిన నిబంధనల సాధారణతకు భంగము కలుగకుండా రాష్ట్ర ప్రభుత్వము, సాధ్యమైనంత వరకు ఈ క్రింది వాటి కొరకు ప్రయత్నించవలెను: స్థాపనల ఏర్పాటు.

(i) శాసనమండలి అమరావతిలోని శాసనపరమైన రాజధానిలో ఉండవలెను;

(ii) రాజ్‌భవన్, సచివాలయము మరియు ప్రభుత్వ శాఖాధిపతుల కార్యాలయములు పరిపాలనా రాజధాని అయిన విశాఖపట్నంలో ఉండవలెను;

(iii) రాష్ట్ర శాసనముల క్రింద ఏర్పాటు చేయబడిన రాష్ట్ర న్యాయపరమైన సంస్థలన్నియు, సాధ్యమైనంత వరకు న్యాయపరమైన రాజధాని అయిన కర్నూలులో ఉండవలెను;

(iv) ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానపు ముఖ్య స్థానము న్యాయపరమైన రాజధాని అయిన కర్నూలులో పునఃస్థాపించుటకు మరియు ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టము,2014క్రింద విహితపరచిన ప్రక్రియననుసరించి ఉన్నత న్యాయస్థానము యొక్క బెంచ్(లు) ఏర్పాటు చేయుటకు ప్రభుత్వము చర్యలను ప్రారంభించవలెను:

అయితే, వ్రాతమూలకంగా నమోదుచేయదగిన కారణములపై ఏవైనా ప్రత్యేకమైనపరిస్థితులలోతప్పపరిపాలనాపరంగాప్రాధికార సంస్థయొక్కస్థానము కానట్టి ఏదైనా ఇతర ప్రాంతములలోని సంస్థాపనలో ఏవైనా బేధములు ఉన్ననూ ఏదైనా ప్రభుత్వ సంస్థ లేదా శాఖ(లు) ఉంచుట నుండి ఈ పరిచ్ఛేదములో ఉన్నదేదియు ప్రభుత్వమును నివారించదు.

## అధ్యాయము - IV

## వివిధములు

9. ఈచట్టపు లక్ష్యములను సాధించుటకుఆర్థికపరమైన ఆవశ్యకములన్నింటినిసందర్భోచితంగా అందుబాటులో ఉండునట్లుగా చూడవలెను. ఆర్థిక విషయములు.

10. ప్రస్తుతం అమలులో ఉన్న ఏదేని ఇతర శాసనములో అసంగతముగా ఏమి ఉన్నప్పటికినీ ఈ చట్టపు నిబంధనలు అమలు కలిగివుండవలెను. చట్టము ఇతర శాసనములను అధిగమించుట.

11. (1) ఈ చట్టపు నిబంధనలను అమలుపరచుటలో ఏదేని చిక్కు ఏర్పడినపుడు ఆ చిక్కును తొలగించు నిమిత్తము రాష్ట్ర ప్రభుత్వము అవసరమని లేదా ఆవశ్యకమని తమకు తోచునట్టియు ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనట్టి నిబంధనలను అధికారిక గెజెటులో ప్రచురించబడిన ఉత్తరువు ద్వారా చేయవచ్చును: చిక్కులు తొలగించుటకు అధికారము.

అయితే, ఈ చట్టపు ప్రారంభ తేదీనుండి రెండు సంవత్సరములు ముగిసిన తరువాత అట్టి ఏ ఉత్తరువును చేయరాదు.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద ఆ విధముగా చేయబడిన ప్రతి ఉత్తరువు అది చేయబడిన వెంటనే సాధ్యమైనంత త్వరగా శాసనమండలి యొక్క ప్రతిసదనము సమక్షమున ఉంచవలెను.

నియమములు చేయుటకు అధికారము.

12. (1) ఈ చట్టము యొక్క అన్నీ లేక ఏవేని ప్రయోజనములను నెరవేర్చు నిమిత్తము, ప్రభుత్వము ఆంధ్రప్రదేశ్ గెజెటులో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ఈ చట్టము క్రింద చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే అప్పుడు రాష్ట్ర శాసనమండలి సమావేశమునందున్నచో ఆ సమావేశములోను, అది సమావేశములో లేనిచో వెనువెంటనే వచ్చు సమావేశములోను, దాని సమక్షమున మొత్తము పదునాలుగు దినముల కాలావధిపాటు ఉంచవలెను. ఆ కాలావధి ఒకే సమావేశములో గాని వరుసగావచ్చు రెండు సమావేశములలోగాని చేరియుండవచ్చును. అట్లు దానిని ఉంచిన సమావేశమునగాని దాని తరువాతి సమావేశము ముగియు లోపల శాసనమండలి ఆ నియమములో ఏదేని మార్పులు చేయుటకు లేక ఆ నియమమును రద్దు చేయుటకు అంగీకరించినచో, ఆ మార్పు లేక రద్దు ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో అధిసూచించబడిన తేదీ నుండి, ఆ నియమము అట్లు మార్పు చేయబడిన రూపంలో మాత్రమే అమలు కలిగియుండును లేక సందర్భానుసారముగా రద్దగును. అయినప్పటికినీ, ఏదేని అట్టి మార్పుగాని లేక రద్దుగాని ఆ నియమము క్రింద అంతకు పూర్వము చేయబడిన దేని శాసనమాన్యతకైనను భంగము కలిగించదు.

## ఉద్దేశాలు-కారణాలు

1956వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటం ఆనాటి గందరగోళ సంఘటనలలో ఒకటి. ఆ విధంగా ఏర్పాటు చేయబడిన రాష్ట్రం, 1969లో తెలంగాణ ఆందోళన, 1971లో జై ఆంధ్ర ఉద్యమం మరియు 21వ శతాబ్ది ప్రారంభంలో మరో తెలంగాణ ఆందోళనకు దారితీసిన సంఘటనలు రాష్ట్ర ప్రజలందరి ఆకాంక్షలను తీర్చలేదు. తదుపరి, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలంగాణ మరియు అవశిష్ట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా విభజించడం ద్వారా ఉత్పన్నమయిన సంఘటనలు, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలందరినీ సాంస్కృతికంగా, మానసికంగా సంఘటితపరచడంలోనూ మరియు అభివృద్ధి ఫలాలను పంచడంలోనూ రాష్ట్రం విఫలమైందని తెలియచేసాయి.

రాష్ట్ర విభజన జరిగిన వెనువెంటనే, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టము, 2014 యొక్క 6వ పరిచ్ఛేదము క్రింద నియమించబడిన శాసనపూర్వకమైన కె.ఎస్. శివరామకృష్ణన్ కమిటీ యొక్క సిఫారసులను పట్టించుకోకుండా నిర్ణయించబడిన రాష్ట్ర రాజధాని నగరము విషయము అనేక వివాదాంశములకు దారితీసింది. ఇతర ప్రాంతాల ఆర్థిక అభివృద్ధి లేకుండా చేయడానికి రాజధాని ప్రాంతానికి పరిమితంచేసిన అన్ని పరిపాలన విభాగాలు మరియు అభివృద్ధి విధానాలతో ఏకీకృత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుసరించిన అదే నమూనాయొక్క ప్రతిరూపంలో అనుసరించిన పాలనా విధానం శివరామక్రిష్ణన్ కమిటీ నివేదికలో పేర్కొన్నట్టి ఒక 'హనీపాట్'ను ఏర్పాటు చేయడానికి ఉద్దేశించడమైనది.

అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధిచేయడానికి సదరు అభివృద్ధి వికేంద్రీకరణ నిమిత్తము ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము 13-9-2019 తేదీగల ఎమ్.ఏ & యు.డి శాఖ జి.ఒ.ఆర్.టినెం.585 ద్వారా ఒక నిపుణుల కమిటీని ఏర్పాటుచేసింది. అదే సమయంలో ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు ఒక సమగ్రమైన అభివృద్ధి వ్యూహాన్ని ఏర్పాటు చేయడానికి మరియు ఒక వ్యూహాత్మక కార్యక్రమ నిర్వహణ మద్దతుకు ఒక రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి చేయడానికై సదరు ప్రాజెక్టును మెస్సర్స్ బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించింది.

నిపుణుల కమిటీ యొక్క నివేదికను మరియు బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూపు నివేదికను స్వీకరించిన తరువాత వారి సిఫారసులను పరిశీలించేందుకు 29-12-2019 తేదీగల జిఏడి (క్యాబినెట్-I) జి.ఒ.ఎమ్.ఎస్.నెం.159 ద్వారా ప్రభుత్వము ఉన్నతస్థాయి అధికార కమిటీని నియమించింది.

శివరామకృష్ణన్ కమిటీతో సహా అన్ని కమిటీల నివేదికలను పరిశీలించిన తరువాతను మరియు సమాలోచనలు జరిపి, రైతులు మరియు ఇతర స్టేక్‌హోల్డర్ల కష్టసుఖాలను వినిన తరువాత ఉన్నత అధికార కమిటీ తన నివేదికను పూర్తిచేసి 17-1-2020 తేదీన సమర్పించింది. ఉన్నత అధికార కమిటీ ఇతర విషయములతో పాటు ఈ క్రింది విధముగా అభిప్రాయపడింది.

(i) చారిత్రాత్మకంగా అవశిష్ట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మూడు ప్రాంతాలు ప్రత్యేకమైన మరియు వేరువేరు సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక మరియు అభివృద్ధి పరిమాణాలను కలిగి ఉన్నాయి.

(ii) ప్రాంతీయ అసమానతలు, సమానాభివృద్ధి లేకపోవడం అనేవి రాష్ట్రంలో అశాంతికి దారితీస్తూ రాష్ట్ర జనాభాలోని వివిధ వర్గాల మధ్య సమాన అభివృద్ధిని కోల్పోయామన్న తీవ్ర భావనను కలుగచేసాయి.

(iii) వివిధ ప్రాంతాలలోని ప్రజలు సామాజిక, ఆర్థిక, ప్రగతి ఫలాలను సమానంగా అనుభవించేలా చూడటానికిగాను విభజనచేసిన అభివృద్ధి మరియు వికేంద్రీకరించబడిన పరిపాలనపై శ్రద్ధవహించడానికి ఒక తార్కిక పరిష్కారం ఉంటుంది.

(iv) కమిటీ, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల యొక్క ప్రాంతీయ ఆకాంక్షలను తగిన విధంగా గౌరవిస్తూ, చారిత్రాత్మక నిబద్ధతలు మరియు ప్రాంతీయ ఆకాంక్షలను సమతుల్యం చేయడంపై నొక్కి వక్కాణించింది.

పరిమిత ఆర్థిక వనరులు మరియు ద్రవ్యసాధనములను దృష్టియందుంచుకొని, 217 చ॥కిలో మీటర్ల ఒక చిన్న ప్రాంతానికి అన్ని వనరులను ఉపయోగించడం వాంఛనీయంగాదని సదరు ఉన్నతాధికార కమిటీ అభిప్రాయపడింది. ఇది వెనుకబడిన ప్రాంతాల వారికి ఏమాత్రం అభిలషణీయంకాదని కూడా పేర్కొన్నది. అంతేకాక అభివృద్ధితో పాటు వికేంద్రీకరణ సిద్ధాంతానికి ఎంతో అసంగతంగా ఉంటుంది.

ఉన్నత అధికార కమిటీ (హెచ్‌పిసి) నివేదికను మరియు సిఫారసులను క్షుణ్ణంగా పరిశీలించిన మీదట సిఫారసులను ఆమోదించవలెనని మంత్రిమండలి తీర్మానించింది. అందునిమిత్తం అవసరమైన శాసన పూర్వకమైన తోడ్పాటును సమకూర్చడానికి సంకల్పించింది.

రాష్ట్రం యొక్క అన్ని ప్రాంతాల అభివృద్ధితో పాటు, ఇతర విషయములన్నింటిని దృష్టియందుంచుకొని రాష్ట్రం తన విధాన నిర్ణయము తెలియజేయవలసి ఉన్నదని భారతసంవిధానపు 38వ అనుచ్ఛేదము ద్వారా విశదమగుచున్నది. సంవిధానపు ఈ నిబంధనకు ప్రభావము కలిగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ శాసనమును చేయదలచుచున్నది. రాష్ట్ర వ్యవహారములను రాష్ట్రమందలి అన్ని ప్రాంతాలకు విస్తరింపజేయడానికినీ రాష్ట్రం యొక్క వివిధ సంస్థలను వికేంద్రీకరించడానికినీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమతుల్య పురోభివృద్ధికిగాను తన శాఖల యొక్క సాధనములను అంతట విస్తరింపజేయడానికి ఎంతో కృషిచేస్తున్నది.

ఈ విషయంలో అజెండాకు కార్యరూపం తెచ్చేందుకుగాను అన్ని ప్రాంతాల అభివృద్ధి వికేంద్రీకరణను సాధించేందుకు గాను ఈ దిశలో ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయాలు తీసుకోవడం జరిగింది.

తదనుసారంగా, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధితో సహా వికేంద్రీకరణ కొరకు నిర్దిష్టమైన ఒక కొత్త శాసనమును చేయడానికి ప్రభుత్వము నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయములను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

బుగ్గన రాజేంద్రనాథ్,
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసన వ్యవహారముల శాఖ మంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండములు 2, 3, 4, 5, 6, 8 మరియు 10 వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచనలు జారీచేయుటకు మరియు సాధారణముగా ఈ చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమిచ్చుచున్నవి.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచనలు చాలావరకు ప్రక్రియాపరమైన స్వభావముగల విషయముల కొరకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధనలు సాధారణమైనవి మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినవి.

బుగ్గన రాజేంద్రనాథ్,
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసన వ్యవహారముల శాఖ మంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ అన్ని ప్రాంతములతో కూడిన అభివృద్ధి మరియు వికేంద్రీకరణ బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**బుగ్గన రాజేంద్రనాథ్,**
ఆర్థిక, ప్రణాళిక మరియు
శాసన వ్యవహారముల శాఖ మంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్-ఛార్జి).

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.